

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



ఆదివారం 12 జనవరి 2025 4 పేజీలు


### లోకాయుక్తకు చేరిన

# కిసాన్ షాపింగ్ మహల్ అక్రమాలు

## - మున్సిపల్ కమిషనర్ వివరణపై ఆరా............?

సూర్య క్రైమ్ కామారెడ్డి,




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాం సార్ చౌరస్తాలో గల కిసాన్ షాపింగ్ మాల్ వ్యవహారంపై లోకయుక్త కు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు మేరకు వివరణ కోరుతూ కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు వచ్చాయి. అనుమతులు లేకుండా పట్టణ నడిబొడ్డున నిర్మించిన పై అంతస్థుల వ్యవహారంపై లోకాయుక్త కు పట్టణానికి చెందిన పౌరుడు ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు నెంబరు 228/ 2024/%బీ%2 గా కేసు నమోదు చేసుకొని లోకాయుక్త దర్యాప్తు చేపట్టింది.

2లో..



# కాంగ్రెస్ డీఎన్ఏలోనే విద్వేషం

## - బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

- రాహుల్ గాంధీ వల్లించే మొహబ్బత్ కి దుకాన్ బూటకం
- కాంగ్రెస్ ది విద్వేషం, హింసను ప్రేరేపించే దుకాణం
- కాంగ్రెస్ యువజన విభాగం గూండాల విభాగంగా మారింది
- కాంగ్రెస్ గూండాలను తక్షణమే అరెస్టు చేయాలి
- భౌతిక దాడులతో గులాబీ సైనికులను భయపెట్టలేరు
- యాదాద్రి - భువనగిరి బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్సీ కవిత

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత తీవ్రంగా ఖండిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ లోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉందని మండి పడ్డారు. ముఖ్యమంత్రి ప్రోద్భలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని రాజ కీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హింసా త్మక చర్యలకు పాల్పడడం దుర్మార్గమని స్పష్టం చేశారు. భౌతిక దాడులతో గులాబీ సైనికులన ు భయపెట్టలేరని తేల్చి చెప్పారు. ఈ దాడిని (మిగతా 2లో)

# గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

## - అధికారులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు దిశానిర్దేశం

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ .12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. (మిగతా 2లో)



# అర్హుల జాబితా ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య, కామారెడ్డి బ్యూరో

రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన, జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా కార్యక్రమం క్రింద ఈ నెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. గుట్టలు, రోడ్లు, నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములన పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర (మిగతా 2లో)



# గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలి

## - ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

సూర్య క్రైమ్ కామారెడ్డి, 2లో



సూర్య
www.suryaa.com

ఆదివారం 12 జనవరి 2025

# సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లే వారికి పోలీసుల వారి ముఖ్య సూచనలు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లే వారికి ప్రత్యేకమైన కొన్ని సూచనలు జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆధ్వర్యంలో పలువురికి కొన్ని ముఖ్య సూచనలు సోషల్ మీడియా ద్వారా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కొన్ని ముఖ్య సూచనలు అంటే మీరు ఊరికి వెళ్లే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులను ఉంచకండి నగదు మరియు బంగారం ఆభరణాలను పెట్టకండి వాటిని బ్యాంకుల్లో బీరువా తాళం చెవులు ఇంట్లో బట్టల కింద గాని బీరువా పైన గాని పెట్టకండి వాహనాలను ఇంటి వద్దనే ఉంచి తాళం చెవులను వెంట తీసుకెళ్లడం మంచిది ఇంటిముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేయడం మంచిది బయట గొల్లంపెట్టకండి. లకు నాసిరకం తాళాలను వాడకూడదు ఇంటికి తాళం కనిపించకుండా కర్టెన్స్ వాడాలి. ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి బయట గేటుకు లోపట నుండి తలం వేయండి బయటకు వెళ్ళేటప్పుడు ఇంట్లో మరియు బయట లైట్ వేసి వెళ్లండి పేపర్ బాయ్ కి మరియు పాల వాళ్ల వారికి రావద్దని చెప్పండి వాచ్మెన్ మాత్రమే నియమించుకోండి మీరు ఊరికి వెళ్లేటప్పుడు నమ్మకమైన వారికి మరియు పోలీసులకు సమాచారం ఇవ్వండి ఊరికి వెళ్ళిన తర్వాత వివరాలు తెలుసుకుంటూ ఉండాలి బయటకు వెళ్లేటప్పుడు మెడలోని బంగారు గొలుసులు చాలా జాగ్రత్త వీలైనంత మేర చీర కొంగు కప్పుకోగలరు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోగలరు దొంగలకు భయపడే అవకాశం ఏ ఉండదు ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇంకా చాలా మంచిది మీ వెంట విలువైన ఆభరణాలు తీసుకొని వెళ్లేటప్పుడు ఆ బ్యాగును మీ వద్ద ఉంచుకోవడం మంచిది నీకు ఎవరి మీద అయినా అనుమానం వస్తే 100, కు కాల్ చేయగలరు కామారెడ్డి పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686133, లేదా వాట్సాప్ నెంబర్ 8712686133కు డైల్ చేయండి. హనీ జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సూర్య నాగిరెడ్డి పేట్**



సంక్రాంతి వేడుకల సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, ఎల్లారెడ్డి ఏఎంసీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసురెడ్డి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, సంజీవులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఆయా గ్రామాల నుండి 12 టీములు క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్నాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.గెలుపొందిన టీంకు ఫస్ట్ ప్రైస్ 7,777 నగదు,సెకండ్ ప్రైస్ 5,555 అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కాంగ్రెస్ నాయకులు ఆల్ ద బెస్ట్ చెప్పి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య,షాహిద్, వస్త్రం నాయక్ బెస్త సాయిలు బాసుమియా, క్రిష్టఫర్,ఫరూక్,శ్రీరామ్ గౌడ్, ఈమామ్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేసిన మాజీ జెడ్పిటిసి

**సూర్య ,లింగంపేట్**



లింగంపేట మండలంలోని మోతె గ్రామంలో శనివారం క్రీడాకారులకు మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి క్రీడా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి క్రీడాకారులను వెలికి తీయడం కోసమే క్రీడా సామాగ్రిని అందజేశాం అన్నారు.క్రీడాకారులకు తన వంతుగా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి,శంకర్ రావ్, సంజీవరెడ్డి,రాజు మధుసూదన్ రెడ్డి,పెంటయ్య,సాయిలు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా తపస్ నూతన క్యాలండర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి**



TPUS(తపస్) 2025 నూతన కాల మానిని,మరియు, డైరీ ,లను ఆవిష్కరిం చిన కామారెడ్డి శాసన సభ సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ జాతీయ వాద సంఘంగా విద్యా ర్థులలో ,ఉపాధ్యాయులలో,జాతీయ భావాన్ని ప్రేరేపించాలని ,రాబోయే ఉపాధ్యాయ, పట్టభద్రుల MLC ఎన్నికలలో కరీంనగర్, మెదక్ అదిలాబాద్ , నిజామాబాద్ జిల్లాల అభ్యర్థులు కొమురయ్య , అంజిరెడ్డిలను మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు .జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి భునెకర్ సంతోష్, జిల్లా బా ద్యులు,లక్ష్మీపతి ,ఆంజనేయులు,,రాజశేఖర్ ,తగ్లేపల్లి భాస్కర్, సంతోష్ , పవన్ , దత్తాచారి ,శ్యాం గౌడ్, సంతోష్ ,శ్రీనివాస్ గౌడ్ ,రమేష్ పాల్గొన్నారు.

## ఏఎస్పిని సన్మానించిన రామేశ్వర్ పల్లి వీడీసీ సభ్యులు

**సూర్య- బిక్కనూర్**



జాతీయ రోడ్డు భద్రత మాసత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రానికి తొలిసారి వచ్చిన ఏఎస్పీ చైతన్య రెడ్డిని మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా ఐకమత్యంగా ఉంటామని వివరించారు. అనంతరం ఏఎస్పి చైతన్య రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుకుంటే పోలీసులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు ఏలేటి రమేష్ రెడ్డి,ఓల్లేపు శశి, సొసైటీ డైరెక్టర్ ఏలేటి మోహన్ రెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షుడు వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి వినోద్ గౌడ్, నాయకులు మద్ది కృష్ణ రెడ్డి, నాగర్తి భూమిరెడ్డి, మనోహర్ రెడ్డి, కొండల్ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు

## డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దాలి

**సూర్య బిక్కనూర్**



డ్రగ్స్ రహిత మండలంగా చేర్చిదిద్దాలని ఏఎస్పి చైతన్య రెడ్డి చెప్పారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు, డాగ్స్ కు బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకో వద్దని మండలంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆమె సూచించారు. జాతీయ రహదారిపై ఇటీవల ఆగి ఉన్న లారీల నుండి డీజిల్ దొంగతనం చేస్తున్నారని, హైవే పెట్రోలింగ్ సిబ్బందిని పెంచు తున్నామన్నారు. గ్రామాలలో దొంగతనాల నివారణకు స్థానిక పోలీసులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయ మన్నారు. ఇటీవల అడ్లూరు ఎల్లారెడ్డి చెరువులో మృతి చెందిన ఎస్సై సాయి కుమార్ కానిస్టేబుల్ శృతి, ఆపరేటర్ నిఖిల్ ల కేసు దర్యాప్తు కొనసాగుతుందని, పోరానిక్స్ నివేదిక రాగానే వివరాలు వెల్లడిస్తామని ఆమె చెప్పారు

## ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి

**సూర్య బిక్కనూర్**



ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని,ఏఎస్పి చైతన్య రెడ్డి చెప్పారు. శనివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు,బ్లూ కోల్ట్ జాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు పోలీస్ సిబ్బంది, ఆర్టిఏ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మండలంలోని కంచర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన 14 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను నియంత్రించవచ్చుని, అన్ని గ్రామాలలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. అంతకుముందు తొలిసారి బిక్కనూర్ పోలీస్ స్టేషన్కు వచ్చిన ఏఎస్పీ చైతన్య రెడ్డికి సీఐ సంపత్ కుమార్ మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఆంజనేయులు, రామ్ చందర్ నాయక్, ప్రభాకర్, పుష్ప రాజ్, రవాణా శాఖ అధికారి మహమ్మద్ అప్రోచ్ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది పట్టణ యువకులు పాల్గొన్నారు

## రోడ్ భద్రత పై అవగాహన

**సూర్య ఇందూర్**



ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్,సిబ్బంది రోడ్ నియమాల పైన అవగాహన నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమములో ట్రిపుల్ రైడింగ్, గూడ్స్ వాహ నాలలో ప్యాసింజర్స్ ప్రయాణం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, వితౌట్ number ప్లేట్, సౌండ్ పొల్యూషన్ , హెల్మెట్ పైన అవగాహన కల్పించడం జరిగినది.

## జై గౌడ ఉద్యమం క్యాలండర్ ఆవిష్కరించిన పిసిసి అధ్యక్షుడు

**సూర్య కామారెడ్డి**



హైదరాబాదులోని తన నివాసంలో జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ను పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సమస్యల పరిష్కారానికి జై గౌడ ఉద్యమం చేస్తున్న కృషిని కొనియాడారు. గౌడుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. కాటమయ్య రక్ష పేరిట గీతా కార్మికులకు రక్షణతో కూడిన పనిముట్లను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావుగౌడ్, టిపిసిసి కార్యదర్శి మాదు సత్యం గౌడ్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ జి రామన్ గౌడ్, జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి బాంబోతుల లింగాగౌడ్, జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షులు రంగోల మురళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకెన గారి శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, పండరి గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి లో పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ లో వడ్డెర సంఘం నాయకుల ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు వడ్డెర కులస్తుల ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 218 వ జయంతిని పురస్కరించుకొని శని వారం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా జయంతి ఉత్సవాల జరుపుకున్నారు ఈ కార్య క్రమం లోనాయకులు సంగమేశ్వర్, దుర్గన్న ,అజయ్, బాల్ రాజ్,లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం చాలా సంతోషకర విషయమని ముందు ముందు ఇలాంటి ఉత్సావాలు , వడ్డెర కులస్తుల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేయాలని, వడ్డెర కులస్తుల కోసం సంక్షేమ శాఖ బోర్డు పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు లింగం, సాయికుమార్, పరంధాములు , ఎల్లన్న సాయిలు, నర్సింలు, ఎంఐఎం నాయకులు అబ్దుల్ రజాక్ ,భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు యువకుడు మృతి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మారెడ్డి గ్రామ శివారులోని రామలింగం భావి మూలమలుపు వద్ద నిజాంసాగర్ మండలం గోర్గల్ గ్రామానికి చెందిన వీరని కాశయ్య (40) యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందారు. గొర్గల్ గ్రామానికి చెందిన కాశయ్య తమ గ్రామానికి చెందిన వ్యక్తి ఎల్లారెడ్డి పటణంలోని నాగేశ్వరరావు హాస్పిటల్ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకుఎల్లారెడ్డికి తన బైక్ పై శుక్రవారం రాత్రి ఇంటి నుంచి బయలు దేరారని మార్గమధ్యంలో తిమ్మారెడ్డి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి మట్టి కుప్పలపై నుంచి కిందపడి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు మృతుడి భార్య భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## నూతన బేడ బుడగ జంగం కార్యవర్గం ఏర్పాటు

**సూర్య కామారెడ్డి**



మహ్మద్ నగర్ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం బోర్డు ఆవిష్కరణ ప్రారంభోత్సవం చేయడము జరిగినది. ఇట్టి కార్యక్రమములో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు: విభూతి సాయిలు ఆదేశానుసారం బోర్డు ఆవిష్కరించడం జరిగినది. కావున ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన సలహాదారులు: సిరిగిరి తిరుపతి, పస్తం పరుశురాం,జిల్లా ఉపాధ్యక్షులు: ఆనరాశి గిర్ని వెంకటి,జిల్లా ప్రధాన కార్యదర్శి:సంకు పోచయ్య,కోశాధికారి: పొన్నకంటి నారాయణ పొన్నకంటి రాజు సార్, జిల్లా యూత్ అధ్యక్షులు ఒంటెద్దు సంగమేష్, ప్రధాన కార్యదర్శి కళ్లెం రవి, కోదండం క్రాంతి, సదుల సత్యనారాయణ, పోషయ్య, కాశిరాం, ఎల్లయ్య, మైసయ్య, పానెట్ చంద్రయ్య, గోపాల్, దుర్గయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని బోర్డు ఆవిష్కరణ చేసి విద్యార్థుల చదువు గురించి మరియు ప్రభుత్వ పలాల గురించి కులస్తులు ఐక్యమత్యంగా ఉండాలని సమావేశము లో వారు మాట్లాడుతూ సమావేశాన్ని విజయవంతం చేశారు.